చిన్నకథ

రచన

"పద్మశ్రీ"

"విశాలా ! విశాలా !"

"....."

"ఒసే ! విశాలాక్షీ ! నిద్దేనే పిలవడం ! అక్కడేం రాచకార్యాలు వెంగలెడ్డున్నావే ?"! సుందరమ్మ రాగాలాపన కెత్తుకుంది.

"వస్తున్నా పిన్నీ !" వంటింట్లోకొస్తూ అంది విశాల.

"ఏం రావడమో ఏమో ! నాకు స్త్రీ ఏమి లిందమ్మా యీ కొంపలో. నొసటి వ్రాలు ! ఏంజేస్తాం" నలిపిన చతికిలబడుతూ అంది సుందరమ్మ.

విశాల గడుపట్లో నిలుచుని పిల్చిన పెదేమిటో చెప్పమన్నట్టు సుందరమ్మ వైపు చూసింది.

"చూడు విశాలా ! నువ్వు మామీద యీ విధంగా పగతీర్చుకోవటం న్యాయమేనా అంట" విశాల కళ్లల్లోకి చూస్తూ అంది సుందరమ్మ.

విశాల నిర్విణ్ణురాలైంది. సుందరమ్మ మాటల కర్థ మేంటో విశాలకు తెలిసిరాలేదు.

"గుడ్లప్పగించి నాన్నెవుచూస్తే ఏం వ్రయోజనం."

"నీ మాట లేంటో నా కర్థం కాలేదు పిన్నీ!"

"అదేనమ్మా ! ఆ రేణుక విషయం...."

"రేణూ విషయమా ! రేణు కేమైంది పిన్నీ!" ఆతృతగా అడిగింది విశాల.

"ఇకేం గావాలి నే నేదైతే అనుకున్నానో అదే అయింది. నొసటి వ్రాతని చెప్పలా!" నొసలు కొట్టుకుంటూ అంది సుందరమ్మ.

"కాస్త విశదంగా చెప్పు పిన్నీ!" బ్రతిమాలింది విశాల.

"నా రాత ఏం చెప్పను ? మీ బాబాయి రామకృష్ణయ్య వాళ్లను రమ్మని వ్రాశాడా?"

"ఎందుకు ?"

"ఎందుకేంటి వాళ్ల కోర్కెను మన రేణుక నివ్వాలని కదూ?"

"ఊ...."

"ఈ రోజు వస్తున్నట్లు వాళ్ల జాబు వ్రాశారా?"

"అలాగా!"

"నీకు తెలీదేంటి?" ఆశ్చర్యంగా అంది సుందరమ్మ.

"అబ్బే ! నాకు తెలీదు పిన్నీ !"

"నరే అదంతా అటుంచు, ఇప్పుడు దీని సంగతి నిన్నాన ? పెళ్లి చేసుకోదట!" బుగ్గలు నొక్కుకుంటూ అంది సుందరమ్మ.

"ఎందుకో?" అమాయకంగా అంది విశాల.

"అదేనమ్మా! ఆ విషయ మేంటో నీకే తెలియాలి."

"నాకా !" ఆశ్చర్యంగా అంది విశాల.

"అంతఆశ్చర్య మెందుకే! ఇవన్నీ నీ నేర్పుల్లు కావా?" నిష్ఠురంగా.

విశాల కేం జవాబు చెప్పాలో తోచింది గాదు. విశాలమైన అమె కళ్ల కన్నీటితో నిండాయి. తల తిరిగినంత పనైంది. చివరకు తన కిదా మిగిలింది? పిన్నిదృష్టిలో తనింత నీచురాలైందా?

"రేణును పెళ్లి చేసుకోవద్దని నేను చెప్పానా పిన్నీ నీ వనడం?" సుందరమ్మ కళ్లల్లోకి చూస్తూ అంది విశాల. కళ్లెత్తి చూడ్డంతో కను కొలకుల్లో వున్న కన్నీరు కాస్తా చెంపల మీదుగా జారింది.

"ఏమన్నా అంటే విద్వేష ముక్కుటే తెలుసు. ఇప్పుడు నే నేమన్నానని విశాలా నువ్వు కంటతడి పెట్టడం?" కూరల బుట్ట దగ్గరకు లాక్కుంటూ అంది సుందరమ్మ.

"ఇన్ని రోజులు నీ చేతిమీదుగా పెంచాను. నే నెటువంటిదాన్నో నీకు తెలీదా పిన్నీ! ఇంత మాటన్నందుకు నా కెంత బాధగా వుందో" బొంగురుపోయిన గొంతుతో అంది విశాల. సుందరమ్మ కొంచం మెత్తబడింది.

"అదికాదే విశాలా ! ఏదో కోపంతో అన్నా ఎనుకో అయినా దాని కిదేం పాయ్యేకాలమే! వినాశకాలానికి వినరీత బుద్ధులంట! అవ్వ! ఇప్పుడు వాళ్లు పెళ్లి చూపుల కొస్తున్నారా? ఇదేమో నాకు పెళ్లొద్దు. నేను వాళ్ల కళ్లముందుకు గూడా రాను—మేనా అక్కయ్యలాగే వుండిపోతాను"...."రామ ! రామ ! ప్రేలెడంత లేదు దీని కిన్ని బుద్ధులా?" ముక్కులు తరగి ఒక్కొక్కటీ పీళ్లలో నొస్తూ అంది సుందరమ్మ.

విశాల బాధగా నవ్వింది.

"నాలాటి జీవితం దానిక్కూడా కావాలటనా?"

కళ్లనీళ్లు చీరకొంగుతో ఒత్తుకుంటూ అంది.

"అదే కాస్త నువ్వన్నా దానికి చెప్పు తల్లీ ! పరువు తియ్యడానికి కాకుంటే యింత గడి తీర్తుందా?"

"అయితే రేణు కాలేజికి పోలేదన్నమాట."

"శే !శే ! మేడమీద దిగున్నారు మహారాణి గారు."

సుందరమ్మ మాటలకు లంత బాధలోను నవ్వొచ్చింది విశాలకు.

మేడమీద గది దగ్గరకొచ్చి తలుపు తట్టింది విశాల. లోపల కొడలుంటే మాటుంది.

"రేణూ ! తలుపు తియ్యి" నెమ్మదిగా పిల్చింది. విశాల గొంతు వినవడగానే తలుపు తీసింది రేణుక. పిడ్చి పిడ్చి గాలోలు కళ్లంతా నాచి ఎర్రగా వున్నాయి.

"కాలేజీ కెళ్లలేదేం?" కుర్చీలో కూర్చుంటూ అడిగింది విశాల.

"వెళ్లొద్దన్నారు" విశాలకు ముఖం కనిపించకుండేటట్లు కిటికీ దగ్గరకెళ్లి నిల్చుంది రేణుక.

"ఎవరో?" తెలివొట్లు అడిగింది విశాల.

"అమ్మ" నొక్కి పలికింది రేణుక.

"ఎందుకని ?" రేణుక జవాబు చెప్పలేదు.

గాఢంగా నిట్టూర్చింది విశాల. ఉలిక్కిపడి తిరిగి చూసింది రేణుక.

"రేణూ ! యిలా చూడు. ఒక్కమాట—చదువుకున్నదానివి నీకు చెప్పేపాటిదాన్ని కాను నేను. అయినా యీ విషయంలో నా మాటను అలక్ష్యం చెయ్యకు. అమ్మా, నాన్నా ఎలా చెప్తే అలాచేసి, వాళ్లను సంతోషపెట్టవమ్మా !" రేణూ కళ్లల్లోకి దీనంగా చూస్తూ అంది విశాల.

"నువ్వొక్కో అక్కయ్యా ! నన్ను వగ తీర్చుకోకే" పండ్లు పటపటలాడిస్తూ అంది రేణుక.

విశాలమైన విశాల నేత్రాలు ఆశ్చర్యంతో రెపరెప లాడాయి.

"ఏగా ! ఎవరిమీద రేణూ ! కన్న తల్లి దండ్రుల మీదనా? నీ బుద్ధి పోలేదుగదా !" రేణుక రెండు భుజాలమీదా చేతులేసి వూపుతూ అంది విశాల. రేణుక కోపంగా తలటు త్రిప్పుకుంది.

"ఏమిటీ మాటలు రేణూ!" భయంగా అంది విశాల.

"అర్థం కాలేదా?" తీవ్రంగా అంది రేణుక.

రెండు చేతుల్తో తల పట్టుకుని రేణుక వైపు వెర్రిగా చూస్తుంది విశాల. ఇక్కడ తనకేం నిమిత్తం లేదన్నట్లు శూన్యంలోకి చూస్తుంది రేణుక.

"చూడు రేణూ ! ప్రశాంతంగా నడిచే యీ జీవితంలో తుఫాను రెండుకు లేవుతావు? జీవంలేని లూ జీవితాన్ని ఎట్లా నెట్టుకొస్తున్నాను. ఈ నిందలు కూడా మోసే బ్రతకలేను."

"నిన్ను నిందించే దెవరు? దేనికి నిందిస్తారు" అమాయకంగా అంది రేణుక.

"అందరూను. పిన్ని."

"అమ్మా ! అమ్మమాటలను లెక్కచేసేదెవరు" నవ్వింది రేణుక.

"రేపు బాబాయికూడా అదేమాట అనొచ్చు."

"అంటారు ఎందకనరు ? పాపం! అనడానికైనా వోరు రావద్దూ ! నీ జీవితానంతా నాశనంచేసారు. ముప్పయ్యేళ్లు పైబడ్డా నీకు పెళ్లి కాలేదంటే నాన్న నిర్లక్ష్యంగాక మరేంటి" ఉద్రేకంతో అంది రేణు.

"పొరపడ్డావు రేణూ ! ఇందులో బాబాయి తప్పేం లేదు."

"ఇంకా ఎందుకు సమర్థిస్తావు? నాన్న నిర్లక్ష్యం కాక మరేంటి?"

"బాబాయి తప్పేం లేదు. గృహిణిగా వుండాల్సిన లక్షణాలు నాలో లేవు."

"అక్కయ్యా !" ఆవేశంతో అరిచింది రేణుక.

"అటువంటి మాట లెందుకు మాట్లాడ్తావు. ప్రతి స్త్రీకి గృహిణిగా అయ్యే అర్హతలున్నాయి. అదే నువ్వు పెద్దకూతురివైతే నాన్న పెళ్లి చెయ్యకుండా యిలా వుంచుతాడా? చెప్పక్కయ్యా !"

"ఏపోయిందేదో ఏపోయింది. ఆ మాట వదిలేయ్ రేణూ ! నాలాంటి అనాథలు దేశంలో ఎంత మంది లేరు? వాళ్లలో నేనొకదాన్ని"నిట్టూర్చింది విశాల.

"నేను ఒకదాన్ని."

విశాల ఉలిక్కిపడి రేణుక వైపు చూసింది. ఏం చెయ్యాలో తోచలేదు. రేణుక ఇక పట్టు వదలదేమో అనే ఆలోచన రాగానే భయంతో కనించిపోయింది. ఈ నింద తమ మొయ్యాల్సిందేనా? మెదడు ఆలోచనలతో వేడెక్కింది.

"మొండి పట్టు" గొణిగింది విశాల.

నవ్వుగా నవ్వింది రేణుక.

"రేణూ ! నా మాట వినవూ?" ప్రాధేయపూర్వకంగా అంది విశాల.

"ఈ విషయంలో నన్ను క్షమించక్కయ్యా!"

"అంటే నే నీ విధంగా బ్రతకడం కూడా నీకిష్టం లేదన్నమాట."

ఆశ్చర్యంతో కళ్లు పెద్దవిచేసి చూసింది రేణుక.

"ఈ నిందల్తో నేను బ్రతకలేను రేణూ! ఎవరికోసం ఈ బ్రతుకు,—ఆదరించే భర్తా? ఆనందంతో ముంచే పిల్లలా? అనురాగం చూపే తల్లిదండ్రులా? ఎవరున్నారు నాకు? విశాల ప్రపంచంలో విశాల ఏకాకి! నికృష్టంగా నిందలు మోస్తూ ఎందుకు బ్రతకాలి? ఎందుకు బ్రతకాలో చెప్పు రేణూ!"

బొంగురుపోయిన గొంతుతో అంది విశాల.

రేణుక కొయ్యబారిపోయింది. ఏం జవాబు చెప్పుంది. విశాల చెప్పేదాంట్లో అబద్ధముంటేగా హృదయం బాధతో మూల్గింది. అక్కయ్య జీవితం ఎలా తయారయింది. శాటువంటి విశాలలు ప్రపంచంలో ఎందరో? ఏం జవాబు చెప్పాలో తోచక గది నాలుగుమూలలా చూడసాగింది రేణుక.

విశాల తల చేతుల్తో పట్టుకుని ఆలోచిస్తుంది.

"విశాలా! విశాలా" క్రిందనుంచి సుందరమ్మ కేకేసింది.

"అక్కయ్యా ! అమ్మ పిలుస్తుంది. "

విశాల లేచి నిలబడింది. ఈ లోపల సుందరమ్మే గదిలోకొచ్చింది. రేణుక కుర్చీలో కూర్చుని పత్రిక తిరగేస్తుంది.

"చూడు విశాలా! నాలుగు గంటల్తైంది. వాళ్లిపాటికి వస్తూనే వుంటారు. నే చెప్పిన మాటేంచేస్తావు".

"నా చేతుల్లో ఏముంది పిన్నీ" తన నిస్సహాయతను తెలియజేసింది విశాల.

"నే ననుకుంటూనే వున్నా నువ్వీ మాట చెప్తావని. దాని వెనక్కి ముళ్లు పడడం ఈ ఇంటికి ఎవ్వరికీ ఇష్టంలేదు" కొర కొర చూస్తూ అంది సుందరమ్మ విశాల మౌనంగా వుండిపోయింది. సుందరమ్మ క్రిందికెళ్లి దువ్వెనా, చమురూ, జడకుచ్చులూ తెచ్చింది.

"రేణూ! తల దువ్వుతా రా" ఆప్యాయంగా పిల్చింది కూతుర్ని.

"నా కిప్పు డవసరంలేదు" పేజీలు తిరగేస్తూ అంది రేణుక.

"నువ్వీ విధంగా మొర్కాం చేస్తూవుంటే వాళ్ల కోప్పడ్తారు. "

"కోప్పడితే" పుస్తకంలోంచి తలెత్తి సుంద రానికి జవాబు చెప్పింది రేణుక.

సుబ్బుమీద ప్రేమెక్కువుంది సుందరమ్మ.

"ఏ పుణ్యముంటుంది. మా పరువు తియ్యకు రేణూ!" ప్రాధేయపడింది.

"ఎన్నిసార్లు చెప్పానమ్మా ! నే పెళ్లి చేసుకోనని; నువ్వు వందసార్లు చెప్పినా ఫలితం వింటే! అక్కయ్యకు పెళ్లిచాంపే వేళ పోసుకోవు! పుస్తకాన్ని మేడమీదకు విసిరి ప్రశాంతంగా అంది రేణుక.

విశాలవైపు కోపంగా చూసింది సుందరమ్మ!

"ఇదెక్కడి నిట్టూరపే తల్లీ ! దాని పెళ్లికి ఎక్కడి సంబంధమే! ఇవన్నీ నేర్పుల్లమ్మా! నేర్పుల్లు! నా కెందుకూ అసలు. విషయం ఆయనగారితోనే చెప్పా" అని గదిలోంచి నివసినలాడ్తూ వెళ్లిపోయింది. విశాల కుర్చీలోంచి కోపంగా లేచింది.

"నువ్వనే మాటల కేమైనా అర్థముందా రేణూ ! ఈ వయస్సులో ముప్పైఏ రెండేళ్లకు పెళ్లికూతుర్నై, పెళ్లి పీటలమీద కూర్చోనా? ఎందుకు నన్నిట్లవమానిస్తావు? ప్రశాంతంగా బ్రతకడానికి గూడా నేను నోచుకోలేదా? ఎల్లకాలం నిందలతో, పీనాట్లతో బ్రతకాల్సిందేనా? నువ్వు నన్నింత క్రూరంగా శిక్షిస్తావనుకోలేదు రేణూ!" కళ్లు తుడుచుకుంటూ అంది విశాల.

"అపార్థం చేసుకున్నా వక్కయ్యా! అనందానికి, అనురాగానికి దూరమైన నిన్ను చూస్తుంటే నా హృదయం తరుక్కునిపోతుంది. నువ్విక్కడ కుమిలి కుమిలి పోతుంటే, నన్ను పెళ్లి చేసుకుని కులకమంటానా? పెద్దదాన్నిక్కడ పెట్టి చిన్నపిల్ల పెళ్లి చేసికోవడం న్యాయమేనా?"

"న్యాయ మెక్కడుంది రేణూ! చివరకు వల్లకాట్లో గూడా లేదే. ఇక యిక్కడేముంటుంది. ఎట్లయితే ఏం—నాకు పెళ్ళయే రాత లేదు. కానీ ప్రశాంతంగా బ్రతకడానికి గూడా లేదు. ఇదంతా నీ వల్లనే—నీ వల్లనే రేణూ!" చేతుల్తో ముఖం కప్పుకుని వెక్కి వెక్కి ఏడ్చింది విశాల. రేణుక హఠాత్తయ్యి మంచంమీద వ్రాలింది. ఐదు నిమిషాలేవు గడంతా నిళ్ళబ్దంతో నిండిపోయింది. ఏడ్చి ఏడ్చి టేబిల్‌మీద వాలిపోయింది విశాల. 'విశాలా! విశాలా!' అన్న పిలుపుతో ఉలిక్కిపడి మగత నిద్రలోనుండి మేల్కొంది విశాల.

ఎవరన్నట్టుగా చూసింది రేణుక వైపు.

"నాన్న పిలుస్తున్నారు."

"దేనికో?" ముఖం తుడుచుకుని మెట్ల దగ్గరకొచ్చి నిల్చుంది.

"రేణుకను తీసుకురావమ్మా!" క్రిందనుండి చెప్పారు. తిరిగి గదిలో కొచ్చింది విశాల.

"రేణూ! అఖరిసారిగా బ్రతిమాలున్నా. నువ్వు బాధపడ్తున్నావు. ఇతర్లనూ కష్టపెడ్తున్నావు. ఇదంతా ఎందుకుచెప్పు?"

మాటాడ వినవమ్మా! ఇద్దరం పెళ్లి కాకుండి యింట్లో వుండిపోతే సలుగు రేమను కుంటారు. నువ్వే ఆలోచించుకో" దీనంగా అంది విశాల. రేణుక మౌనంగా వుండిపోయింది. ఆలోచనలతో తల వేడెక్కింది. మౌనం అర్థాంగీకారంగా తీసి కొన్న విశాల రేణుకు తల దువ్వి అలంకరించింది. రేణుక అన్నింటికీ వూరుకుంది. ఇంతలో త్వర త్వరగా వచ్చింది సుందరమ్మ.

"అయ్యో! నాల్గేంతసేపట్నుండి కాచుకో నున్నారు! ఇప్పటికన్నా రామ్మా" అంటూ కూతురి రెక్క పట్టుకుంది.

రేణుక విశాల కళ్లల్లోకి చూసింది.

"వెళ్ళు రేణూ!" నవ్వుతూ అంది విశాల. కొంత సేపటికి విశాల గూడా క్రింది కెళ్ళింది. కానీ హాల్లో కెళ్ళడానికి మనస్సొప్పలేదు. ప్రక్క రూము కెళ్ళింది. కిటికీ దగ్గరగా కుర్చీ వేసుకుని ఆకాశంలోకి చూస్తూ కూర్చుంది. తన జీవితమంతా తెరలు తెరలుగా కళ్ళముందు కన్పిస్తుంది. గంటల తరబడి అలాగే కూర్చుంది. ఆరుగంటల్తైంది. ఆకాశంలో ఒక్కొక్క చుక్కే తళుక్కుమంటుంది. ప్రక్క తోటలోవున్న మల్లె కన్నెల కాగిళ్లలో పుక్కిరిబిక్కిర్తై లోపలకు పరుగెత్తి సువాసనలు వెదజల్లుతున్నాయి పవనకుమారుడు. దూరంనుండి "సెళ్ళి కుమారిత నవారియా" అనే పాట లీలగా వినిపిస్తుంది.

ఇంతలో హాల్లోనుండి,

"సంబంధం కుదిరిందా వదినా" ప్రక్కింటావిడ గాలోలు అడిగింది.

"కుదిరిందమ్మా! వదివేల రూపాయలు కట్నం. అబ్బాయి ఎమ్. ఏ. ప్రొఫెసరాట్ట. అబ్బా! ఎలాగో ధాని కన్నె చెర వదుల్తుంది."

"అయితే విశాల మా రేమనుకున్నారు."

"అనుకోవడమేముంది వదినా! దానికి పెళ్ళేదు దాటిపోయిందిగా! ఏంచేస్తాం మాతోపాటే వుంటుంది" అంది సుందరమ్మ విశాల హృదయం బరువెక్కింది. కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. కన్నీటి పొరలగుండా ఆకాశం వైపు పాకపాకి చూసింది. నీలిచీరమీద బంగారు పూలవలె ఆకాశం ధగ ధగ లాడ్తుంది. ఎందుకనో నక్షత్రాలకూ, తనకూ ఏదో నన్నిహితత్వమున్నట్లుంటుంది. వాటి వైపు చూస్తుంటే ఏదో అనిర్వచనీయమైన ఆనందం, శాంతి లభిస్తాయి. ఎల్లకాలం యీ నక్షత్రాలు లాగే వుండిపోతే ఎంత బాగుంటుంది! తన ఆలోచనకు తనకే నవ్వొచ్చింది. "అక్కయ్యా!" నాకిట్లోంచి పిల్చింది రేణు.

"ఊ!" పరధ్యానంగా ఊంకొట్టింది విశాల.

"పీకట్లో కూర్చున్నావే? లైటేసుకోగూడదూ?" అంటూ లోపలికొచ్చి లైటేసింది రేణుక. విశాల చెంపలమీద కన్నీటి చారలను వెల్తుర్లో చూడాడని కంగారేసు పట్టలేదు రేణుకు.

"అక్కయ్యా!" బాధగా పిల్చింది రేణుక.

"ఏమిటమ్మా!" ఆర్ద్రకంగ్రహ మొలికిస్తూ" రేణుక పరిశీలనగా చూసింది విశాల ముఖం లోకి. అబ్బ! ఎంత గంభీరమూర్తి! లోపలనుండే ఆ లక్ష్మీగారం ఒక రోజు బయటపడకుండాపోతుందా! ఆలోచిస్తుంది రేణుక. సుందరమ్మ మాటలు విశాల చెవుల్లో గింగురు మంటున్నాయి.

"అన్న చెర వదింది" గొణిగింది విశాల.

"అన్న చెర!"అర్థంకాక ప్రశ్నించింది రేణుక.

"అవును అన్న చెరే!" పిచ్చిగా అంది విశాల బరువెక్కిన హృదయంతో మంచంమీద వాలిపోయింది. రేణుక జాలగా చూస్తోంది. నిస్సత్తువైన గదిలో నిశాల భారంగా విడిచే ఉచ్ఛ్వాసనిశ్వాసాలు స్పష్టంగా వినవస్తున్నాయి. బరువుగా నిట్టూర్చి బయటకు నడవబోయింది రేణుక.



మద్రాసు షెరీఫ్‌గా నియమించబడిన శ్రీ వి. ఎం. బెరుమానార్ చెట్టిగారి గౌరవార్థం ఇటీవల జరిగిన విందు సందర్భంలో మద్రాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి రాజమన్నారుగారు ప్రసంగించారు. శ్రీ ముత్తా వెంకటసుబ్బారావు, డాక్టర్ ఏ. లక్ష్మణస్వామి ముదలియారుగార్లను కూడా చిత్రంలో చూడవచ్చు

కన్నెచెఱ ★

శ్రీ బెల్లంకొండ రాఘవరావు

మను చరిత్ర: వస్త్వైక్యము

కావ్యమునకు సార్థకతను గూర్చు ముఖ్య లక్షణము వస్త్వైక్యము-కావ్యము ఏకవిషయాత్మకమైనను, బహువిషయాత్మకమైనను దాని ఎత్తుగడకును, ముగింపునకును సంబంధముండవలెను. అందలి బహువిషయములకు ఏకోన్ముఖత్వం సాధనవలెను. అనగా నిర్వవిషయమును అనుసూతముగా నుండు పరమార్థమునకు కావ్యమునందు అనుసూతముగా నుండు పరమార్థమునకు ఉపస్కారకముగా నుండవలెను. అట్లుండినచో కావ్య నిర్మాణమునకు సమగ్రత్వంకలిగి సుహృదయునికి చర్వణయోగ్యమై అవి కలిమైన రససమాధిని కల్పించును.

వాల్మీకి విరచితమైన రామాయణమువస్త్వైక్యమునకు పరమ ప్రమాణము. భాగవతము వంటి పురాణములలో కవిత్వ శిల్పము పెల్లుగా నున్నను వానిని సమగ్రములైన ఏక కావ్యములుగా నెన్నజాలము. భాగవతమునందు గజేంద్ర మోక్షము వంటి వేర్వేరు మట్టములు ఒక్కొక్కడు ఒక్కొక్క కావ్యంగా గ్రహింపదగినవి.

తెలుగు బానయం దిట్టి ఏకతాలక్షణం కలిగిన కావ్యములలో నొకటి పెద్దన రచించిన స్వారోచిష మను సంభవము వరూధిని ప్రవరుల కనును, స్వరోచికిని స్వారోచికిని చెందిన మూడు ఘట్టము లిందగలవు. ఈమూటికినివస్త్వైక్యమును సమకూర్చి యువనరము. దానిని పెద్దన నేర్పులో నిర్వహించినాడు.

అంతకుమున్ను వరూధిని కామించి ఆమె సమ్మతింపని సమయమునకు చేరియుండిన గంధర్వుడు మాయా ప్రవరాకృతిని వహించి ఆమెతో క్రీడించినాడు—ఆ ప్రకరణమున కవి వాక్యమును గమనింపుడు : "తత్ప్రవర దేహ సమిద్ధ శిఖిదీప్తి శాంబరీ మహిమచే సంగ్రహించి నట్టి గంధర్వమూర్తి సౌఖ్యానుభూతి జలన మేదిన మాన సాబ్జమున నిలువ, వెలపె తేజోమయంబైన వృద్ధినట్టి మేటి గర్భంబు నెలలు తొమ్మిదియు నిండె" ప్రవరుని దేహమందు వెలుగుచున్న అగ్ని తేజస్సును గంధర్వుడు తన మాయా ప్రభావముచేత సంగ్రహించినాడట—అతడు వహించినది కేవలము—నినిమాత్రమేనేమువలె—ఆ కృతి మాత్ర ప్రవరత్వముకాదు—ప్రవరుని బ్రహ్మ తేజస్సును సర్వంకషముగా ఆకర్షించినాడు—వరూధిని కన్నులను మోసగించుటకు ప్రవరుని రూపము చాలును. దేహసమిద్ధ శిఖిదీప్తిని" సంగ్రహించుట ద్వైప్రకృతము—వరూధిని మనస్సున ముద్రితమైనది ప్రవరుని రూపము—"అట్టి మేటి గర్భంబు తేజోమయంబైన వృద్ధి వెలసె" అనగా ప్రవరుని బ్రహ్మ తేజముతో దీపించు గర్భమును ధరించినది.

వరూధిని గంధర్వుని వీర్యమునే ధరించినను అది ప్రవరతేజః పూరితమైనది—గుర్రములను దాటించునప్పుడు ఆడు గుర్రముండు ఉత్తమ జాతి అరబ్బీ గుర్రమును నిలువుదురుట—అట్లు చేసిన దాటిన గుర్రము వంటిది కాక ఉత్తమ జాతి గుర్రమే పుట్టునట—సంభోగ సమయమున వరూధిని మనస్సు కేవలము ప్రవరసక్తమై యున్నది. గంధర్వుని దేహము ప్రవర తేజముతో నిండి యున్నది.

వరూధినీ గర్భమున స్వరోచి కలిగినాడు. అతని దేహములో గన్నముగా ప్రవరుని బ్రహ్మ తేజస్సు ఉండినను వరూధిని గంధర్వుల రక్త లక్షణమును నెలకొని యుండును—స్వరోచి సమగ్ర రమ ణీయమైన కావ్య నిర్మాణము గావించిన పెద్దన శిల్పమును పరిశీలింతము.

కథా ప్రారంభమునందే కవి ఈ కావ్యమును స్వారోచిష మనునంభవమని పేర్కొన్నాడని కావున స్వారోచి జననమే ఇందలి సారాంశము. స్పష్టమగుచున్నది. కావ్యమునకువస్త్వైక్యమును సంపాదింపవలయునన్న మొదటి నుండియు కథా ఘట్టములను స్వారోచి జననమునకు ఉన్ముఖముగా నడపుట యుగత్యమగుచున్నది. ఈ విషయమును పెద్దన జాగరూకతతో పాటించి కావ్య నిర్మాణమును కావించినాడు.

కావ్యము ప్రవరుని కథతో ప్రారంభమగుచున్నది. ప్రవరుడు బ్రాహ్మణుడు. విద్యయందు అపరశేషుడు. యజ్ఞాదికకర్మలయందు దీక్షయు, రక్తియు గలవాడు. ఇక రూపమునందు మకరాంక శశాంక మనోజ్ఞమూర్తి. కాని, పరమ వైరాగ్యమూర్తి. పరధనదారా పరాఙ్ముఖుడు. సంగ్రహముగా చెప్పవలయునన్న అకామహతుడగు శ్రోత్రియుడు.

వైశ్రీరీయోపనిషత్తునందు మా ను ష గంధర్వ దేవ కర్మదేవ ఇంద్ర బృహస్పతి ప్రజాపతి బ్రహ్మానందములు ఉత్తరోత్తర గరిష్ఠములుగా పర్యంపబడినవి. అందులో బ్రహ్మానందము పరమోత్కృష్టము — నిరవధికము. అట్టి బ్రహ్మానందము అకామహతుడగు శ్రోత్రియునకు నిత్య సిద్ధమని ఉపనిషత్తు ప్రతిపాదించుచున్నది. ప్రవరుడు అట్టి అకామ హతుడైన శ్రోత్రియుడు. అకామహతుడైన శ్రోత్రియుని స్థితి సర్వ జీవకోటి యందును—మానవుని మొదలు ప్రజాపతి వరకు ఉత్తమమైనది. అది నిత్య బ్రాహ్మీ స్థితి.

మనుష్యము ఒక పరమాధికార పదవి. మానవ జాతి పరిణామమును, పురుషార్థ సాధనను నియమించుట మనువు ధర్మము. కాగా, మనువు కాగ జీవికి అకామహతమైన శ్రోత్రియుత్వ లక్షణము సంక్రమించుట యుగత్యమగుచున్నది. ఆ లక్షణమును ప్రవరుని అకామహతత్వమునకు స్థితి లేకుండా స్వారోచికి సంక్రమింప జేయుటయే ఈ కావ్యములోని పరమార్థము. అదియే కావ్యమునకు ఏకతాలక్షణమును గూర్చుచున్నది. దాని నెట్లు కవి సాధించినదియు గమనింతము.

ప్రవరుని అకామహతత్వమునకు ప్రామాణిక వాక్యములు చూడుడు:

"వాని చక్కదనము వైరాగ్యమున జేసి కాంక్ష సేయు జారకామినులకు భోగ బాహ్యమయ్యె" (1.52) "బ్రాహ్మణు డింద్రియ వశగతి, బ్రహ్మ వరణైక నిపుణ విత్తజ వశిత బ్రహ్మగముల పాత్రైనెడు, బ్రహ్మానందాధిరాజ్య వదవీచ్యుతుడై" (2.60) "దాన జపాగ్ని హోత్ర పరతంత్రుడ నేని...పరదార ధనాదుల గోరనేని" (2.76) మొదలగునవికాని, ప్రవరుని యందు ఒక్క లేశము: పుణ్యక్షేత్ర తీర్థ సందర్శ నోత్సుకత. అది కలదు కావునే స్వారోచి జననమునకు బీజావపన జరిగినది. అదియే దైవ రహస్యం.

వరూధిని ప్రవరుని కామించినది. తాపైకొగిలించ "హా! శ్రీహరీ!" యని త్రోచినాడు. ఆమె మేని జవ్వాది యంటుకొనగా కడిగికొని వార్చి అగ్నిహోత్రుని యిలు నేర్పుమని ప్రార్థించినాడు. ఈ వరూధిని ప్రవర ఘట్టములో రస దృష్ట్యా ఒక చమత్కారమున్నది. రతి ఏక నిష్ఠము: కావున శృంగార రసాలాపమే నిష్పన్నమగు చున్నది. కవి వర్ణనా ప్రభావముచే వరూధినిగత రతి భావమును ప్రవరగత వైరాగ్య భావమును ఒక దాని కొకటి మిన్నగా రాణించినవి. పర్యవసానమునకు అద్భుతము ప్రతితమైనది. ప్రవరుడు అగ్నిహోత్రుని ప్రార్థించినంతటనే "అగ్ని దేవుం డమ్మహీదేవు దేహంబున నన్నిహితుండగుటయు నమ్మహాభాగుండు అఖండ సంధ్యారాగ ప్రభా మండలాంతర్గతుండగు పుండరీక వన బంధుం డునుం బోలె నుత్తన్న కనక ద్రవ ధారాగౌరంబగు తనుచ్ఛాయా పూరంబున నక్కాన వెల్గింయుచు, పావక ప్రసాద లబ్ధంబగు వవన జనంబున నిజ మందిరంబున కరిగె"—ఈ వచనమున ప్రతి పదమును అద్భుత రసమును వెల్లివిరియించు చున్నది.

ప్రవరుడు స్వగృహమును జేరినాడు. ఇట వరూధిని ప్రవరునిపై మోహము పట్టజాలనిదై యడవుల వెంట బడినది. కవి మనసు ఆమె వెంట తరుముచున్నాడు. ఆమెను ప్రవరుడు నిరాకరించినందుకు అన్నమయ మూర్ఛలు "ఆశ్లేష భీషణస్ఫురణ వహించెనోయి" కన్నులు తీవిరిని తార్చినాడట. కథా భవిష్యమునకు వరూధినీవిలాప నమ్మదయునికి హృదయ సంవాదము కల్పించుట బరువెక్కిన హృదయంతో మంచంమీద వాలిపోయింది. రేణుక జాలగా చూస్తోంది. నిస్సత్తువైన గదిలో నిశాల భారంగా విడిచే ఉచ్ఛ్వాస. నిశ్వాసాలు స్పష్టంగా వినవస్తున్నాయి. బరువుగా నిట్టూర్చి బయటకు నడవబోయింది రేణుక.

ముత్యరు (శ్రీ అమ్మ పెండ్లాడి నిర్వసిశ్యమును మనుభవించినాడు—ధర్మార్థ కామ మోక్ష పూర్తిగా సాధించినాడు—చివరకు ఒక శత్రు వాకియు శంకయు వాడిన మాటలు విని వంతటు వైరాగ్య వృత్తి కలిగినది—అనగా ప్రవర గత వైరాగ్య లక్షణము స్ఫుటత్వము దాల్చినది. ఇట్టి సమయములో దివిజ ప్రేరితయై వనదేవత అతని వరించినది. వారి సమాగమమువలన స్వారోచి జన్మించినాడు.

ఆ స్వారోచి ఎట్టివాడు? "అట్లు జనియించి స్వారోచి సౌఖ్యవతడు, శాంతి దాంతి దయా సత్య శౌచపరతుడై—యుకామత జీరతమంబాత రించె నచ్యుతుని గూర్చి"—ఈ వాక్యమున "అకామత" అన్న పదము సార్థకమైనది. ప్రవరుని అకామ హతత్రోత్రియత్వము. స్వారోచియందు పరిపాకమును పొందినది. వరూధిని ప్రవరులతు కూటమి లేకపోవుటవల్లనే ప్రవరుని అకామత నురక్షితమైనది. కావున స్వారోచి పితామహుడు సంస్కార దృష్ట్యా ప్రవరుడు—గంధర్వుడు నిమిత్తమాత్రమే. స్వారోచి మనుష్యము పొందుటకు వరూధినీ గంధర్వుల దేవతాంశకన్న ప్రవరుని బ్రహ్మాంశ ప్రధానమైనది.

స్వారోచి తనః ఫలితముగా విష్ణు సాక్షాత్కారము పొందినాడు. విష్ణు ప్రసాదముచే మను పదవి నందుకొన్నాడు. ఈ విధముగా స్వారోచిష మనువంభవ కావ్యమునకు ఏకతాలక్షణము సమకూరినది. ప్రవరునికీ యోగితో సమాగము మగుట మొదలు స్వారోచికి విష్ణు వర్ప్రాప్తి యగు వరకు ఘటన పరంపరా ఉత్తరోత్తర సంబంధము కలవని గ్రహింపవలెను.

ఇందు వరూధిని రతిభావ మెంత గాఢమో ప్రవరుని వైరాగ్య మంత యుదాత్తమైనది. వరూధినికి గంధర్వుడు ప్రవరుడను ప్రత్యయ ముండుటచే ఆమె రతికి విఘాతము కలుగలేదు. ప్రవరుడు హవ్యవాహనుని యనుగ్రహముచే అకాశీధిని వయనించి యిలుపేరుట అతని వైరాగ్యమునకు అద్భుత ప్రతితి కల్పించినది. వరూధినీ ప్రవర గాథను శిల్పించుటలో పెద్దన చూపిన ప్రతిభ అనన్య సామాన్యము.

జయలక్ష్మి యాత్రా స్పెషల్, రాజమండ్రి
స్థాపితం 1937

సంపూర్ణ దక్షిణదేశ యాత్ర

36 రోజులు. 3,000 మైళ్ళు. 40 రోజులు.
తే 10-2-1959 న రాజమండ్రినుండి జయలుదేరును.
మహా శివరాత్రికి బ్రహ్మోత్సవములు రామేశ్వరములో చూడనగును.

3 వ తరగతి టిక్కట్టు రెండు పూటల భోజనము, కన్యాకుమారీ, తిరుపతి, శ్రీశైలం వగైరా బస్సు పార్టీలు నవో. — రు. 175/- మా